విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 13, డిసెంబర్ 2023

బనగానపల్లె పట్టణంలో ఉద్రిక్తత

- షాది ఖానా నిర్మాణం కొరకు బీసీ ధర్నా
- అడ్డగించి బీసీని స్టేషన కు తరలించిన పోలీసులు

విశాలాంధ్ర - బనగానపల్లె : అభివృద్ధి పనులు చేసే వ్యక్తిపై అక్రమ కేసులు బనాయిస్తారా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ప్రశ్నించారు. పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆగిపోయిన షాది ఖాన్ నిర్మాణం కొరకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి శాంతియుతంగా చేపట్టిన ధర్నాను బనగానపల్లె పోలీసులు సీఐ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో అడ్డుకొని స్టేషన్ కు తరలించడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. వందలాది మంది టిడిపి కార్యకర్తలు బీసీని తరలించకుండా రక్షణ కవచంగా ఏర్పడ్డారు. అయినప్పటికీ సిఐ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు స్టేషన్ కు తరలించారు. బెయిల్ పై విడుదల చేసిన తర్వాత స్టేషన్ బయట మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో నూతన షాదిఖాన నిర్మాణ కొరకు కోటి 30 లక్షల రూపాయలు అవసరం కాగా కోటి రూపాయలు ప్రభుత్వం ముస్లిం షాది ఖానా కొరకు విడుదల చేయగా తన సొంత నిధులు 30 లక్షల రూపాయల చెక్కును ఎంపీడీవోకు అందజేయడం జరిగిందని షాధికాన నిర్మాణం కొరకు కమిటీని వేయడం జరిగిందని 60 శాతం కంప్లీట్ చేసిన తర్వాత ఎన్నికలు రావడంతో పనులు ఆగిపోయాయని ప్రస్తుత వేసే ప్రభుత్వం వచ్చాక కక్ష సాధింపు చర్యలో భాగంగా షాధికాన నిర్మాణ పనులను ఇక్కడ ఆపివేసి టౌన్ కు దూరంగా నిర్మించేందుకు పనులు ప్రారంభించిదని పది రోజుల క్రితం ఆగిపోయిన షాధికాన నిర్మాణం కొరకు మరల 25 లక్షల రూపాయలు తన సొంత డబ్బులతో పనులు ప్రారంభించగా రెండు రోజుల క్రితం తనపై ఆర్ నమోదు చేశారని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో పట్టణంలోని ముస్లిం మైనార్టీలు తనకు మెజార్టీ ఇచ్చారని కక్ష సాధింపు తోని షాధికాన నిర్మాణ పనులు అడ్డుకుంటున్నారని దుయ్యబట్టారు. ఎది ఏమైనాప్పటికీ కోటి 30 లక్షల రూపాయలు తన సొంత డబ్బులు వెచ్చించిన సరే షాధికాన నిర్మాణం పూర్తి చేస్తామని ముస్లిం మైనార్టీలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు బొబ్బల గోపాల్ రెడ్డి, టిడిపి వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరి సీనయ్య, పట్టణ అధ్యక్షుడు ఖాసింబాబు , నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడురాయలసీమ సలాం, బండి మౌలిశ్వర్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ నాయక్, నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు భూషణ, బొబ్బల రామ మద్దిలేటి రెడ్డి,కాట్ రెడ్డి మల్లికార్జునరెడ్డి, మండల అధ్యక్షుడు పి వి కుమార్ రెడ్డి, అంబాల రామకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, అత్తర కలం, ఇస్మాయిల్ ఖాన్, అల్తాఫ్, రఘునాథ్ రెడ్డి, శేషారెడ్డి, చిచ్చా , భాస్కర్ రెడ్డి ముస్లిం సోదరులు టిడిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బిసితో మాట్లాడుతున్న సీఐ తిమ్మారెడ్డి

కరువు మండలంలో నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలి

విశాలాంధ్ర -బనగానపల్లె : కరువు మండలాల్లో ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం విడుదల చేసి రైతుల ను ఆదుకోవాలని నంద్యాల జిల్లా సీపీఐ కార్యదర్శి రంగనా యుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీపీఐ కార్యాలయ ంలో రంగనాయుడు పాత్రికేయులతో మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో బనగానపల్లె మండలాన్ని కరువు ప్రాం తంగా ప్రభుత్వం ప్రకటించిందని ప్రకటనకె పరిమితం కాకుండా ఎకరాకు 30 వేల రూపాయల నష్టపరిహారం తక్షణమే విడుదల చేసి రైతులకు ఉపశమనం కలిగించడం తోపాటు రైతు పంట రుణాలు మాఫీ చేయాలన్నారు. అవుకు, కొలిమిగుండ్ల, సంజామల, కోవెలకుంట్ల మండ లాల్లో తక్కువ వర్షపాతం నమోదయిందని వాటిని కరువు మండలాల ప్రకటించాలన్నారు. నంద్యాల జిల్లాలో కేంద్ర బృందం కరువు ప్రాంతాల్లో పర్యటించబోతుందని వారిని కలిసి రైతుల పక్షాన నివేదిక ఇస్తున్నట్లు తెలిపారు.

రైతులకు పంట సాగు కోసం ఎస్సార్ బీసీ నీళ్లను వారం బంది పద్ధతిలో కాకుండా విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, ఏఐటీయూసీ నంద్యాల జిల్లా కార్యదర్శి శివ ,బాలకృష్ణ, నంద్యాల జిల్లా ప్రజా నాట్యమండలి కార్యదర్శి శివయ్య, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కాలింగిరి రాముడు, శివ,నాగయ్య, సుబ్బయ్య (రవి),ఏఐటీయూసీ కార్యదర్శి కుల్లాయి స్వామి పాల్గొన్నారు.

అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తాం

ఏఐటీయూసీ హెచ్చరిక

విశాలాంధ్ర- డోన్ : అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగ న్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని మంగళవారం డోన్ ఐసిడిఎస్ కార్యాలయం ముందు టెంట్ వేసుకుని సమ్మె ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య, జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, నియోజకవర్గ కార్యదర్శి అబ్బాస్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ సుగుణమ్మ, కో కన్వీనర్ జులేఖ, ప్రాజెక్టు ప్రెసిడెంట్ ఎస్తేరు అన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సమ్మెలో వందలాది మంది ఏఐటీయూసీ అనుబంధ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్న సమ్మె ను ఉద్దేశించి నాయకులు మాట్లా డుతూ అంగన్వాడి కార్యకర్తలుకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెటు ్టకోలేక అంగన్వాడి కార్యకర్తలకు అన్యాయం చేశారని వారు ఆగ్రహించారు. తెలంగాణా కన్నా 1000రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తానని సీఎం జగన్మోహన్ రెడ్డి మాట తప్పి అన్యాయం చేశారన్నారు. కనీసవేతనం 26000వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగాలు గా చేయాలి, సంక్షేమ పథకాలు అమలు చేయాలి,62 సంవత్సరాలకు రిటైర్మెంట్ వైస్ పెంచాలి ఎఫ్ ఆర్ యస్ యాప్ రద్దు చేయాల న్నారు. మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మార్చాలి,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చి పెన్షన్స్ సౌకర్యం కల్పించాలి, లబ్ధిదారు లకు నాణ్యమైన ఆహారం అందజేయాలన్నారు.హెల్పర్స్ కు ప్రమోషన్లు వయసు 50 సంవత్సరాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాటిటీ అమలు చేయాలి,బిల్లులన్నీ చెల్లించాలి వేతనంతో కూడిన మెడికల్ సౌకర్యం కల్పించాలి,ఫ్రీ స్కూల్ బలోపేతం చేయాలని పేర్కొన్నారు. కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సామరస్యంగా పరికరించకపోతే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమ్మెలో స్వర్ణలత, పుష్ప, మల్లికా, మంగమ్మ, జయలక్ష్మి, నీరజ, సుగుణమ్మ, నాగేంద్రమ్మ, రమణమ్మ, నిర్మల, సరళ, శైలజ,సెక్టార్ లీడర్స్‌తో పాటు వంద లాది మంది అంగన్వాడీ వర్కర్స్ సమ్మెలో పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యల సమ్మెకు సిపిఐ మద్దతు

అంగన్వాడీల సమస్యల సమ్మెకు సిపిఐ మద్దతు ఉంటుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.రంగనాయుడు అన్నారు. అంగన్వాడీల సమస్యలపై గత నాలుగున్నర సంవత్సరాల పాటు అనేక రూపాల్లో ఆందోళనలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నేటి నుండి జరిగే నిరవధిక సమ్మెతో నైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లు చేసే సమ్మెకు నంద్యాల జిల్లా సమితి సంపూర్ణ సహకారం మద్దతు ఉంటాయనీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. రంగ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు కే. రాధాకృష్ణ, సీపీఐ డోన్ మండల కార్యదర్శి ఎస్. పులిశేఖర్, డిహెచ్ పియస్ జిల్లా కార్యదర్శి కే. ప్రభాకర్ సిపిఐ డోన్ పట్టణ కార్యదర్శి బి. నారాయణ లు కలిసి మంగళవారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడిచిన అంగన్ వాడిల సనస్యలు పరిష్కారం కాలేదన్నారు.

అధికారులతో చర్చలు జరిపినా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. ఈ నేపథ్యంలో డిమాండ్ల పరిష్కారం కోసం డిశంబర్ 12 నుండి సెంటర్లని మూసివేసి నిరవధికంగా సమ్మె చేస్తున్నారుఅన్ని కార్మిక సంఘాలు నిర్ణయింప్రకారం సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నంద్యాల జిల్లాలో సంపూర్ణ మద్దతు ఉంటుందని, ప్రభుత్వంవెంటనే చర్చలు ప్రారంభించి వారి న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో ప్రజల మద్దతు పెద్ద ఎత్తున ఆందోళన సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.

జూడో పోటీలలో విద్యార్థులకు పథకాల పంట

విశాలాంధ్ర - నందికొట్కూరు : రాష్ట్రస్థాయి జూడో పోటీలలో నందికొ ట్కూరు పట్టణంలోని శ్రీ నవనంది పాఠశాల విద్యార్థులు పథకాల పంట సాధించడం జరిగిందని పాఠశాల చైర్మన్ బద్దు ల శ్రీధర్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ ఈనెల 9, 10, 11 తారీఖులలో తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి జూడో పోటీలలో సబ్ జూనియర్ విభాగంలో శ్రీ నవనంది పాఠశాలకు చెందిన శ్రీ రేవంత్ 35 కేజీ విభాగంలో సిల్వర్ మెడల్, ఎస్ అల్తాఫ్ అలీ 30 కేజీల విభాగం కే వరుణ్ 40 కేజీల విభాగం, ఎస్ భువనేశ్వర్ 45 కేజీల విభాగం, చరణ్ 66 కేజీల విభాగాలలో రజిత పథకాలను సాధించడం జరిగిందన్నారు. పథకాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నవనంది పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సప్ప, కోఆర్డినేటర్ మౌలాలి, జిన్నా, కోచ్ లు, పీఈటీలు పాల్గొన్నారు.

కార్తీక వన భోజనంలో పాల్గొన్న మాజీమంత్రి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం నూనెపల్లెలో భీమలింగేశ్వర నాగులకట్ట అన్నదాన భక్తబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనభోజన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. భారీ ఎత్తున మహిళలు హారతులు ఇస్తూ భూమా నాయకత్వం వర్ధిల్లాలంటూ కేకలు వేస్తూ ఘన స్వాగతం పలికారు. కార్తిక అమావాస్య సందర్భంగా వనభోజన మహోత్సవాన్ని నిర్వహించారు. భూమా అఖిలప్రియ నాగులకట్ట ఆలయంలో పూజలు నిర్వహించిన తర్వాత భక్తులకు, ప్రజలకు భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి, ఏవిఆర్ ప్రసాద్, చింతల సుబ్బరాయుడు, మాజీ కౌన్సిలర్ కృపాకర్, వాకా శివశంకర్ యాదవ్, మంజుల సుబ్బరాయుడు, గుద్దేటి వెంకటేశ్వర్లు, మంచాల భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రమణయ్య గౌడ్, సగినాల తిమ్మయ్య, ఆళ్లగడ్డ పుల్లారెడ్డి, ఆళ్లగడ్డ సునీత, తోట చిన్న వెంకట సుబ్బయ్య, అజ్మీర్, చాంద్ బాషా. తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ బిల్లును వ్యతిరేకించిన మైనార్టీ నాయకులు

- బిల్లుకు మద్దతిచ్చిన వైసిపి, టిడిపి పునరాలోచించాలి
- ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబాఫక్రుద్దీన్

విశాలాంధ్ర - నంద్యాల : రాజ్యసభలో వక్ఫ్ బోర్డును నిర్మూలించడానికి పాస్ చేసిన ప్రైవేట్ బిల్లును ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్య క్షులు బాబాఫక్రుద్దీన్ తీవ్రంగా వ్యతిరేకించారు. నంద్యాలలోని క్రాంతిరేఖ గ్రంథాలయంలో జరిగిన మైనారిటీ, లౌకిక సంఘ నాయకుల సమావేశంలో లౌకిక ప్రజా స్వామ్య ఐక్యవేదిక కన్వీనర్ ఎస్ఎండి అబులైస్, జమాతే ఇస్లామి నంద్యాల అధ్యక్షులు ఎస్ అబ్దుల్ సమద్, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు మస్తాన్, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబాఫక్రుద్దీన్, జమీయతుల్ ఉలేమా అధ్యక్షులు మౌలానా ఖలీల్ అహ్మద్, ఇండియన్ ముస్లిం లీగ్ అధ్యక్షులు మౌలానా అబ్దుస్ సలాం, కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మస్తాన్ , ఆల్ మేవా మునీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతదేశంలో ముస్లింల స్థితిగతులు ఎస్సీ, ఎస్టీల కంటే అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నాయని, వీరిని మిగతా వర్గాలతో సమానంగా అభివృద్ధి పథంలో తేవడానికి సచార్ కమిటీ, రంగనాథ్ మిశ్రా కమిషన్లు అనేక సిఫార్సులు చేశాయని, బీజేపీ ప్రభుత్వం వాటిని అమలు పరచకుండా, ముస్లింలను నేడు వారున్న స్థితి నుండి ఇంకా దిగజార్చడానికి కేంద్ర ప్రభుత్వం వారి విద్యార్థులకు ఇస్తున్న స్కాలర్ షిప్‌లను కూడా నిలిపివేసిందని, వారి సంక్షేమానికి నియమించబడిన వక్ఫ్‌బోర్డ్ ఆస్తులను కబలించడానికి ప్రయ త్నిస్తుందని ఆరోపించారు. రాజ్యాంగం మైనారిటీల సంస్కృతి సాంప్రదా యాలను, వారి సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని వారికి అనేక హక్కులు కల్పించిందని, అందులో భాగమే వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ చట్టం అని, నేడు వాటిని హరించడానికి ఇటువంటి నల్ల చట్టాలను ప్రైవేటు బిల్లుగా ఒక ప్రణాళిక ప్రకారం బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్నదని ఆరోపించారు.

దళితుల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర - బేతంచెర్ల : రాష్ట్రంలో దళితుల అభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వర రెడ్డి,నియోజకవర్గ యువ నాయకులు మన్నే గౌతమ్ రెడ్డి అన్నారు. మంగళవారం నగర పంచాయతీ 14 ,16 వార్డులో బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం వార్డులో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షవాలి చౌదరి,మం డల కన్వీనర్ ఉన్నాం ఎల్లా నాగయ్య, నాయకులు మేకల నాగరాజు, రూబెన్, రామ్ గోపాల్,ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే తెలుగుదేశం పార్టీ దళితుల కోసం ప్రవేశపెట్టిన 27 సంక్షేమ పథకాలను రద్దుచేసి దళిత ద్రోహిగా మిగిలారని అన్నారు.వచ్చే ఎన్నికల్లో సైకో జగన్ కు ప్రజలు తమ ఓటు హక్కుతో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో తిరుమలేష్ చౌదరి,ఉన్నాం చంద్రశేఖర్ ,మాజీ ఎంపీటీసీ జాకీరుల బేగ్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, వంశీకృష్ణ, లోకేష్ గౌడ్, సిమెంట్ నగర్ రాముడు, వినయ్ చౌదరి, అరుణ్ కుమార్ , అంజి మహిళా అధ్యక్షురాలు మేకల నలిని, మేకల నీతమ్మ, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం

విశాలాంధ్ర- పాణ్యం : ప్రముఖ శైవ క్షేత్రం మండల పరిధిలోని ఎస్. కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం ఇవ్వడం జరిగిందని ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి,సురేష్ స్వామి తెలిపారు. బనగానపల్లె మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన అల్లె సూర్య ప్రకాష్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి,స్వరూప రాణి స్వామివారు ఇంటి ఇలవేల్పు కావడంతో దేవాలయ ఆవరణలో క్యూ లైన్,షెడ్ల నిర్మాణానికి నిర్మాణానికి విరాళంగా లక్ష రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. దాతలకు ఆలయ మర్యాదలతో పూజలు నిర్వహించి స్వామివారి దివ్య ప్రసాదం అర్చకులు అందజేశారు.కార్తీక మాసం అమావాస్య కావడంతో స్వామివారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈవో రామకృష్ణ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. వచ్చిన భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో ఉచిత అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది.

అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు

విశాలాంధ్ర - ప్యాపిలి : వైసీపీ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలను మంజూరు చేసామని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో 16 కోట్లతో ఏర్పాటు రహదారిని, 30 లక్షలతో ఏర్పాటుచేసిన షాదీ ఖానను, 67 లక్షలతో ఏర్పాటు చేసిన బస్టాండ్ ను ఆయన ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆయనకు యువకులు పట్టణంలో మోటారు బైకులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .రూ.16 కోట్లతో ప్యాపిలి పట్టణంలోని 2 లైన్ల దారిని 4 లైన్లుగా రహదారిగా విస్తరించి పట్టణాన్ని అభివృద్ధి చేశామని ఆయన నాలుగు లైన్ల రోడ్డును ప్రారంభించి ఐదు కిలోమీటర్లు ఆయన స్వయంగా పాదయాత్ర నిర్వహించారు.మహిళలతో మాట్లాడుతూ స్థానికంగా జరుగుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి సహా ఇంకా ఏవైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రూ.67 లక్షలతో బస్ స్టేషన్ లో మరుగుదొడ్లు సహా పలు కీలక మౌలిక సదుపాయాలను ప్రయాణికులకు ఏర్పాటు చేసామని అంతేకాకుండా ముస్లిం సోదరులకు రూ.30 లక్షలు ఖర్చు పెట్టి షాదిఖానా భవనాన్ని ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. రాబోయే ఎలక్షన్లలో మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని అభివృద్ధి చేసే వారికే పటం కట్టడం అని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామచంద్రుడు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగుల శ్యామ్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ దిలీప్ చక్రవర్తి, ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, ప్యాపిలి వైసీపీ మండల అధ్యక్షులు బొర్రా మల్లికార్జునరెడ్డి, ప్యాపిలి జెడ్పీటీసీ శ్రీరామ్ రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్లు రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బోరెడ్డి రామచంద్రారెడ్డి, ప్యాపిలి సర్పంచ్ చెవిటి లక్ష్మీదేవి, ఉపసర్పంచ్ గద్దం భువనేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు గంగ కాలువకు నీటి విడుదల

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ ప్రాంతంలోని తెలుగు గంగ ప్రధాన కాలువకు ఈనెల 13 నుంచి 20వ తేదీ వరకు నీటిని విడుదల చేయనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి, రాష్ట్ర జల వనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డిల చొరవతో నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా వెలుగోడు రిజర్వాయర్ నుంచి 2000 క్యూసెక్కుల నీటిని సాగునీటి కోసం నేటి నుంచి నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. రైతులు నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 13, డిసెంబర్ 2023

వరి గడ్డికి డిమాండ్

విశాలాంధ్ర - గోనెగండ్ల : ఈ ఏడాది వర్షాలు అంతంత మాత్రమే కురవడంతో పాటు పంటలన్నీ కూడా ఎండిపోయాయి. దీంతో పశుగ్రాసం కొరత ఏర్పడింది. పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రం , బళ్ళారి ప్రాంతం లో ఒక్కో ట్రాక్టర్ వరిగడ్డి రూ 15 వేలు పైగానే డిమాండ్ పలుకు తుంది.దీంతో రైతులు పశుగ్రాసాన్ని కొనేందుకు ఇబ్బందులు పడుతున్నారు.ఈ ఏడాది గోనెగండ్ల మండలం లో వరి కంటే అధికంగా పత్తి,మిరప, కంది, పంటలను సాగు చేశారు.మూగ జీవాలను పోషించుకోలేని రైతులు కొంత మంది కళేబరాలకు తరిస్తున్నారు .మరికొంత మంది రైతులు మూగజీవాలకు అమ్మకోలేని రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. దింతో రైతులు వరిగడ్డి సూదర ప్రాంతాల నుంచి తీసుకొని వచ్చి పశువులను షోషించుకుంటున్నారు.

పంచాయతీరాజ్ సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : రాయలసీమ జిల్లల కడప నగరంలో జరిగే పంచాయతీరాజ్ సదస్సులు జయప్రదం చేయాలని పంచాయతీ చాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి,సర్పంచ్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.లెనిన్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం నియోజకవర్గ సాయి పంచాయతీరాజ్ ఛాంబర్ సదస్సు దిబ్బనకల్ గ్రామ సర్పంచ్ లక్ష్మన్న అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సును ఉద్దేశించి వారు మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాడపల్లి లక్ష్మీ ముత్యాలరావు అధ్యక్షతన తిరుపతిలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు అన్ని నియోజకవర్గల్లో నియోజకవర్గస్థాయి సదస్సులు రాష్ట్రంలో నాలుగు ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని నిర్ణయం మేరకు కడప నగరంలో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. కడప నగరంలో నిర్వహించే సదస్సుకు గ్రామ సర్పంచులు, మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, జడ్పిటిసిలు,వార్డు సభ్యులు పాల్గొని జయప్రదం చేస్తూ స్థానిక సమస్యల పరిష్కారానికి పూను కుంటూ అభివృద్ధికి బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని,రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించి దారి మళ్లించిన 14,15 ఆర్థిక సంఘం నిధులను సర్పంచ్ల ఖాతాలో జమ చేసేంతవరకు పోరాటాలు కొనసాగించిన అవసరం ఎంతైనా ఉందన్నారు.త్వరలో కడప నగరంలో జరగబోయే సదస్సుకు గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న గ్రామాలపై నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, గ్రామాలలో సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తూ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సదస్సులో దొడ్డనకేరి, కపటి,కొత్తూరు గ్రామాల సర్పంచులు,హానవాలు గ్రామ సర్పంచ్ మెహబూబ్ భాష వివిధ గ్రామాల ప్రస్తుత,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

512 జీవోను రద్దు చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు : జీఓ నెం 512 ను రద్దుచేయాలని కర్నూలు లాయర్స్ అసోషియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం వద్ద లాయర్స్ అసోషియోషన్ ఆధ్వర్యంలో దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షలకు సీపీఐ నగర సమితిమద్దతు తెలియజేసి సంఘీభావం తెలియచేశారు. ఈ దీక్షలకు సీపీఐ నగర కార్యదర్శి,పి రామకృష్ణారెడ్డి ,నగర సహాయ కార్యదర్శి మహేష్ ,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు ,మధు, మోహన్ ,మహబూబ్ హుసేని, మద్దతు ఇచ్చిన వారిలో ఉన్నారు .ఈ దీక్షలను ఉద్దేశి ంచి నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 512 జీవోను వెంటనే రద్దు చేయాలని ఇప్పటికే రెవిన్యూ డిపార్ట్మెంట్ వాళ్ళు అనేక రకాల అవినీతి మరకలు అంటుకొని ఉన్నాయని ప్రతి చిన్న పనికి డబ్బులు లేకుండ తహశీల్దార్ కార్యాలయం లో పనులు జరిగే పరిస్థితి లేదన్నారు.ప్రభుత్వం ఈ 512 జీవో ద్వారా తహశీల్దారులకి, ఆర్డిఓ లకి ,జాయింట్ కలెక్టర్లకి అప్పజెప్పడం ద్వారా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులు కబ్జా చేసిన భూములను తహశీల్దార్ పైన ఆర్డీవోల పైన ఒత్తిడి చేసి వారి పేరున మార్పు చేసుకోవడానికి ఈ జీవో పనికి వస్తుందన్నారు. పేద రైతులకు ఏమాత్రం ఉపయోగపడదన్నారు .తక్షణమే జీవో 512 ను రద్దు చేయాలని ,పాత విధానాన్ని యదావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో లాయర్లు చేస్తున్న దీక్షలకు మద్దతుగా సీపీఐ ఆధ్వర్యంలో కూడా ఆందోళన ప్రత్యక్షంగా పాల్గొంటామని హెచ్చరించారు. ఈ దీక్ష కార్యక్రమంలో ఐ ఏ ఎల్ జిల్లా కార్యదర్శి రవి ప్రకాష్, జిల్లా కార్యదర్శి వెంకటస్వామి ,రవి ,చంద్రుడు లాయర్స్ పాల్గొన్నారు.

భవన నిర్మాణాలను వేగవంతంగా నిర్మించండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : బహుళ ప్రయోజనాల నిర్మాణాల భవనాలు వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి కో-ఆపరేటివ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు మంజూరైన 102 బహుళ ప్రయోజనాల భవన నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అయితే ఇప్పటి వరకు కేవలం 35 మాత్రమే పూర్తి చేశారన్నారు. 18వ తేది నాటికి మరో 35 బహుళ ప్రయోజనాల భవన నిర్మాణాలను పూర్తి కావాలన్నారు. 25వ తేది నాటికి బేస్మెంట్ స్థాయిలో ఉన్న మిగితా గోదాములు పూర్తి చేసి రైతులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ డిఈ ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా పూర్తి అయిన బహుళ ప్రయోజనాల భవన నిర్మాణాలను సొసైటీ వారికి అందజేసిన తరువాత రైతులు పండించిన పంట నిల్వలను నిల్వ చేసుకోవడంతో పాటు వ్యవసాయ అనుబంధ శాఖలైన వ్యవసాయ, మత్స్యశాఖ, హార్టికల్చర్, సివిల్ సప్లైస్ వారికి సాధారణ రుసుముతో అద్దెకు ఇచ్చే అవకాశం ఉంటుందని డిసిఓ జిల్లా కలెక్టర్ కు వివరించారు.సిసిఆర్సి కార్డుల ద్వారా కౌలు రైతులకు రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డిసిఓను ఆదేశించగా ఇప్పటి వరకు పసుపల సొసైటీ నుండి 34 మంది కౌలు రైతులకు 15 లక్షలు, ఉల్చాల సొసైటీ నుండి 30 మందికి కౌలు రైతులకు 12 లక్షల ఋణాలు మంజూరు చేశామని డిసిఓ జాయింట్ కలెక్టర్ కు వివరించారు.సమావేశంలో డిసిఓ రామాంజనేయులు, కెడిసిసి బ్యాంకు సిఈఓ రామాంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, జిల్లా హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, మార్కెటింగ్ ఇంజనీర్లు, ఓర్వకల్లు, పసుపల, ఉల్చాల సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఎమ్మిగనూరు పట్టణంలో ఈనెల 18,19 తేదీలలో జరుగు రైతు సంఘం 10వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో దొడ్డనగేరి, చిన్న హరివాణం, విరుపాపూరం, కొత్తూరు గ్రామాలలో రైతు సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు నరసప్ప, ఎల్లప్పలు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో ఈరన్న, ఉరుకుందు, నాగరాజు, గంగన్న,హనుమంతు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ ఎక్కడ...?

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు వారి ప్రాణ,మానాలకు రక్షణ కల్పించలేనటువంటి దౌర్భాగ్య ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఆడబిడ్డ అంటే కోడి పిల్లలాగా ఒంటరిగా ఉంది అంటే గద్ద వలె తన్నుకొని పోయేవాళ్లే హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నా ముఖ్యమంత్రి స్పందించి లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయ కుండా బట్టన్ నొక్కుకోవడం తప్ప నాలుగు న్నర సంవత్సరాలలో చేసింది ఏమీ లేదు. నంద్యాల పార్లమెంట్ టిడిపి మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే ఘటనల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. విస్తీర్ణంలోనూ, జనాభాలోనూ మనకంటే పెద్దదైన మహారాష్ట్ర ఈ అంశంలో రెండో స్థానంలో ఉండగా.. ఏపీలో అక్కడి కంటే ఎక్కవగా ఈ నేరాలు చోటుచేసుకున్నాయి. ఐపీసీలోని సెక్షన్ 509 కిందకు వచ్చే ఈ తరహా నేరాలు గతేడాది దేశవ్యాప్తంగా 8,972 నమోదు కాగా.. వాటిలో 3,145 (35.05 శాతం) ఏపీలోనే ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. జాతీయ స్థాయిలో ఈ నేరాల రేటు 1.3 శాతం కాగా.. ఏపీలో ఏకంగా 11.9 శాతంగా ఉంది. అంతేకాదు వ్యభిచారం కోసం మహిళల అక్రమ రవాణా అత్యధికంగా జరుగుతున్న రాష్ట్రాల జాబితాలో ఏపీ మూడో స్థానంలో ఉంది. రాష్ట్రంలో మహిళలు, బాలలు, వృద్ధులపై నేరాలు విపరీతంగా పెరిగాయి. ఆర్థిక, సైబర్ నేరాలు ఎక్కువయ్యాయి. హత్యాయ త్నాలు, అపహరణలు పెరిగాయి. జాతీయ నేర గణాంక సంస్థ (ఎన్సీఆర్బీ) సోమవారం విడుదల చేసిన వార్షిక నేర నివేదిక-2022 ఈ వివరాలు వెల్లడించింది.ఆ గణాంకాలు విశ్లేషిస్తే మన రాష్ట్రంలోని దారుణ పరిస్థితులు కళ్లకు కడుతున్నాయి. మహిళలపై నేరాల రేటు జాతీయ స్థాయిలో 66.4 శాతం ఉండగా.. ఏపీలో మాత్రం 96.2 శాతం ఉంది. ఆర్థిక నేరాల రేటు జాతీయ స్థాయిలో 14 శాతం ఉండగా..ఏపీలో 17.5 శాతం ఉంది.ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారంటూ నమోదు చేసిన కేసుల సంఖ్య కూడా పెరిగింది. 2021లో ఇలాంటివి 115 కేసులు పెట్టగా.. గతేడాది 134 కేసులు నమోదుచేశారు.మానవ అక్రమ రవాణా కేసుల్లో ఏపీ దేశంలో నాలుగో స్థానంలోఉంది.దిశా చట్టాలు దిశా యాప్ లు దిశా పోలీస్ స్టేషన్లో అంటూ ప్రసారమయ్యాయే తప్ప,మహిళల యొక్క రక్షణ ఎక్కడా..? మహిళలపై జరిగే అరాచకాలపై లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయకుండా ప్రేక్షకుల పాత్ర వహిస్తున్నటువంటి ఈ వైసీపీ ప్రభుత్వాని 2024 లో గద్దె దించే పరిస్థితి మహిళలు తీసుకుంటారని హెచ్చరించడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి మంత్రాలయం ఇంచార్జీ విష్ణు వర్ధన్ రెడ్డి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామంలో వికసీత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం మోడీ ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా వైద్య సేవలు, ప్రధానమంత్రి అవాజ్ యోజన పథకం, నిరుపేదలకు ఇళ్లు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు సరిపడు వేతనాలు ఇవ్వడం, గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం సర్పంచులకు నేరుగా నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకర్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ సాయికుమార్, కో కన్వీనర్ ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

రాజ్ కుమార్ ఫౌండేషన్ వార్షికోత్సవ ఉత్సవాలు



కర్నూలు - హాస్పిటల్ : రాజ్ కుమార్ ఫౌండేషన్ సేవా సంస్థను స్థాపించి ఏడు సంవత్సరాల పూర్తి కావచ్చింది. మంగళవారం మధ్యాహ్నం రాజ్ కుమార్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, డైరెక్టర్ బి.రత్నకుమారి మాట్లాడుతూ సమాజంలోని వివిధ రంగాలైన విద్యా,వైద్యం,నాటకం,సంగీతము, నృత్యము, ఎలక్ట్రానిక్ ప్రింట్, మీడియా,రచయితల,ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో సేవలందించిన వారికి భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 92వ జయంతిని పురస్కరించుకొని ఈనెల 16వ తేదీన డాక్టర్ బ్రహ్మ రెడ్డి హాస్పిటల్ లో "జీవన సాఫల్య అవార్డు"తో ఘనంగా సత్కరిస్తామని ఆమె తెలిపారు. గతంలో కూడా ఇలాంటి కార్యక్రమాలు చాలా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు వేతనం పెంచాలి

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : అంగన్వాడీలకు వెంటనే వేతనాలు పెంచాలని శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి.నిర్మల ,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి అంజిబాబు డిమాండ్ చేశారు. మంగళవారం ధర్నా చౌక్ లో అంగన్వాడీల సమ్మె సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, ఏఐటీయూసీ నగర కార్యదర్శి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ గతంలో జగన్ ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ ప్రభుత్వం కంటే అదనంగా వేతనం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇప్పటికే వేతనాలు పెంచుకున్న ప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పెంచడం లేదని విమర్శించారు. అంగన్వాడీలకు కూడా పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత సంవత్సర కాలంగా అంగనవాడి ఉద్యోగులు ఈ డిమాండ్లై పై ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం చర్చల పేరుతో కాలయాపన చేస్తుందని వారు విమర్శించారు. అంగన్వాడి ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని రిటైర్డ్ అయిన తర్వాత పెన్షన్ కొనసాగించాలని కోరారు.పెన్షన్ రిటైర్డ్ అయ్యే సమయానికి ఉన్న జీతంలో సగం ఇవ్వాలని, మినీ సెంటర్ల లను మై న్ సెంటర్లుగా మార్చాలని వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని మినీ వర్కర్లకు కూడా ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. హెల్పర్స్ను టీచర్స్ గా ప్రమోషన్ ఇవ్వడానికి వయోపరిమితిని 50 సంవత్సరాలకు పెంచాలని కోరారు. ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలని అన్ని యాప్లను కలిపి ఒకే యాప్ గా మార్చాలని కోరారు. సర్వీసులో ఉండి మరణించిన అంగన్వాడీ టీచర్ కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని కోరారు. మిగిలిన డిమాండ్లు కూడా పరిష్కారం అయ్యేంతవరకు అంగన్వాడీ ఉద్యోగులు తమ పోరాటాన్ని కొనసాగించాలని కోరారు.

గోనెగండ్ల : మండలం లో 3సెక్టరలోనీ 62 అంగన్ వాడి సెంటర్లు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ రోజు నిరవధిక సమ్మె లో పాల్గొనడంతో మండలంలో అన్ని అంగన్ వాడి సెంటర్లు బంద్ నిర్వహించారు. మంగళవారం ఈ సందర్భంగా అంగన్ వాడి యూనియన్ సభ్యులు నీరజమ్మ, గీతా,పుష్ప లత,లు మాట్లాడుతూ కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5లక్షల ఇవ్వాలి,సర్వీస్లో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి భీమా అమలుచేయాలి.ఈ సమావేశంలో సూజాత,శివమ్మ, లింగమ్మ, త్రివేణీ,గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆస్పరి : అంగన్వాడీ ల న్యాయ బద్ధమైన సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని సిపిఐ జిల్లా సమితి సభ్యులు నాగేంద్రయ్య, సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు జ్యోతి, సరోజమ్మలు డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు అంగన్వాడీలో సమ్మె కార్యక్రమాన్ని చేపట్టారు. ఏఐటీయుసి మండల అధ్యక్షులు చంద్రశేఖర్, సిఐటియు నాయకులు రంగస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా మా సమస్యలను గాలికి వదిలేస్తున్నారని గతంలో తెలంగాణ కంటే అదనంగా ఇస్తామన్న మాట ఎక్కడికి పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి ఏఐటీయుసి మండల కార్యదర్శి కృష్ణమూర్తి, సిఐటియు మండల కార్యదర్శి రామాంజిని, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు ప్రమీలమ్మ, విశ్వకుమారి, విజయలక్ష్మి, రాధమ్మ, మొహరిని, చిట్టెమ్మ, సజీవమ్మ, శ్రీదేవి, గీతావాణి, నాగమణి, ఛాయాదేవి, రాధ, ధనలక్ష్మి, పద్మావతి లు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం కై ప్రచార జీపు జాత

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు పట్టణంలో డిసెంబర్ 18 19 తేదీలలో జరగబోతున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పదవ జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలో ప్రచార జీపు జాతను ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జగన్నాథం జండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువు కాటకాలకు నిలయమైన పశ్చిమ ప్రాంతం నిత్యం వలసలతో రైతు కుటుంబాలు జీవనంకై ఇతర ప్రాంతా లకు వలసలు వెళ్లడం జరుగుతుందని, ముఖ్యంగా ఈ ప్రాంతంలో దశాబ్ద కాలంగా పెండింగ్లో ఉన్న ఆర్డీఎస్ కుడికాల్వనిర్మాణాన్ని పూర్తిచేస్తే వలస లను కరువును పారదొరలచ్చని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్లో రైతుల వేసిన పంటలకు వర్షాలు లేక పొలంలోనే ఎండిపోవడం జరిగిందని,దీనివల్ల రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుందని,తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కారానికి చొరవ చూపాలని అదే విధంగా ఈ జిల్లాలో పెండింగ్లో ఉన్నటువంటి వేదవతి ప్రాజెక్ట్ గుండ్రేవుల ప్రాజెక్టు ఆర్డీఎస్ కుడికల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించి తక్షణమే పూర్తి చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరులో జరుగుతున్న పదవ రైతు సంఘం జిల్లా మహాసభల్లో నేటి రైతన్న ఎదుర్కొన్నటువంటి సమస్యల పైన చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఈ మహాసభల విజయవంతం కోసం పెద్ద ఎత్తున రైతులు జిల్లా నలుమూల నుండి తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. జీపు జాత ఎమ్మిగనూరు మండలంలో కలుగొట్ల తిమ్మాపురం, దైవం దీన్నే ,ఏనుగు బాల, పెసలదిన్నె ,పార్లపల్లె ,గువ్వల దొడ్డి ,ఎర్రకోట,గుడికల్లు,కందనాతి,కడివెల్ల ,మాస్మం దొడ్డి, బనవాసి,మల్కాపురం,వెంకటగిరి,హనుమాపురం,తదితర గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న మంత్రాలయం నియోజవర్గ నాయకులు భాస్కర్ యాదవ్ సిపిఐ మండల కార్యదర్శి బి టి చిన్నన్న మండల సహాయ కార్యదర్శి రాజీవ్, నర్సింలు, సుంకన్న లు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక పాలకులను గద్దె దింపాలి

ఏఐకేఎస్ ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే, ఎం ఏ గఫూర్

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: వ్యవసాయం బతకాలంటే రైతు వ్యతిరేక పాలకులను గద్దె దింపాలని ఏఐకేఎస్ ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎం ఏ గఫూర్ పిలుపునిచ్చారు.మంగళవారం కర్నూలు నగరం కార్మిక కర్షక భవన్లో అఖిలభారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు ఎం ఏ గఫూర్, ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి, చీఫ్ పాట్రన్ ఆర్జా రామకృష్ణ, సహాయ కార్యదర్శి ఏ రాజశేఖర్, ట్రెజరర్ జి రామకృష్ణ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఎం ఏ గఫూర్ మాట్లాడుతూ అఖిల భారత కిసాన్ సభ జాతీయ సమావేశాలు కరువు జిల్లా కర్నూలులో జరపడం చాలా గొప్ప విషయమని, ఇక్కడ ఒక్కసారి పంట బాగా పండితే రెండు సార్లు పంట ఎండుతుందని తెలిపారు. ఇలాంటి చోట సమావేశాలు నిర్వహించడం దేశానికే సమస్యలు చాటి చెప్పడమేనని చెప్పారు.రైతు ఉద్యమానికి కార్మిక ఉద్యమం సంపూర్ణ మద్దతును ఇస్తుందన్నారు. ఢిల్లీ పోరాటానికి తలొగ్గిన మోడీ ప్రభుత్వం మూడు చట్టాలను వెనక్కి తీసుకుంటూ.. గిట్టుబాటు ధర కల్పనకు కట్టుబడి ఉన్నామని, స్వామినాథన్ సిఫారసులు అమలు చేస్తామని చెప్పి నేటికి సంవత్సరం పూర్తయినా అమలుకు నోచుకోలేదని చెప్పారు. ఏఐకేఎస్ జాతీయ సమావేశాలను జయప్రదం చేయడం ద్వారా ప్రజల పోరాటాల శక్తేమిటో ప్రభుత్వాలకు చాటి చెప్పాలన్నారు.చీఫ్ పాట్రన్ ఆర్జా రామకృష్ణ మాట్లాడుతూ 15న జరిగే రైతుల ప్రదర్శనలో రైతులు పెద్దఎత్తున పాల్గొనాలన్నారు. ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ కౌన్సిల్ సమావేశాలు జయప్రదం కోరుతూ సాంస్కృతిక, పౌరాణిక, సామాజిక, నృత్య కళారూపాల ప్రదర్శనను కర్నూల్ పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ముందు సాయంత్రం ఐదు గంటల నుండి 8 గంటల దాకా డిసెంబర్ 14దాకా కొనసాగుతాయన్నారు. డిగ్రీ,పీజీ కళాశాలల్లోనూ రైతు సమస్యల పైన వ్యాసరచన, వక్తృత్వ పోటీలను కూడా నిర్వహిస్తున్నామన్నారు. 15న కర్నూల్ లో జరిగే ప్రదర్శనలో ఏడు వేల మంది రైతులు పాల్గొంటారని, బహిరంగ సభకు 8సార్లు ఎంపీగా గెలుపొందిన రైతు ఉద్యమ నాయకుడు హనన్ మొల్లా, ఏఐకేస్ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ ధావలే, విజు కృష్ణన్ తో పాటు జాతీయ, రాష్ట్ర నాయకత్వం పాల్గొంటుందన్నారు.

కబ్జాలకు పాల్పడే కుటుంబం మాది కాదు

- సొంత నిధులతో గ్రామాభివృద్ధికి పాటుపడ్డాను
- ఆరోపణలు తీవ్రంగా ఖండించిన
- మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర - కల్లూరు : భూ కబ్జాలకు పాల్పడే కుటుంబం మాది కాదని మా సొంత నిధులతోనే గ్రామాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశామని పెద్దపాడు గ్రామ మాజీ సర్పంచ్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం పెద్దపాడు గ్రామంలోని ఆయన స్వగృహంలో పాత్రికేయులతో మాట్లాడుతూ అయ్యవారి నాగలాపురం గ్రామ అభివృద్ధికి 80 లక్షలు తన సొంత నిధులు ఖర్చు చేసి గ్రామంలో సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ గ్రామానికి స్మశానం లేకపోతే స్థానిక ఎమ్మెల్యే కాటసాని దృష్టికి ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లి వాగు పరంబోగు స్థలంలో స్మశాన వాటికకు కేటాయించాలని పలుమార్లు వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. మా పట్టా భూమిలో నాగలాపురం గ్రామ ప్రజలు స్మశానమంటూ వారి స్మశానాన్ని కబ్జా చేశారని తప్పుడు ఆరోపణలతో కల్లూరు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని మా కుటుంబం ఎలాంటి కబ్జాలకు, దౌర్జన్యాలకు పాల్పడలేదని అన్నారు. 179సర్వే నెంబర్లు నాగలాపురం గ్రామానికి స్మశాన వాటిక ఏర్పాటు చేస్తే వాటి అభివృద్ధి కోసం తాను కృషి చేస్తానని అయ్యవారి నాగలాపురానికి మా కుటుంబానికి అవినవ సంబంధాలు ఎన్నో ఉన్నాయని అలాంటి గ్రామాభివృద్ధి కోసం ఎంతైన కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలు కలిసి వస్తే వారి గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయనతోపాటు వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

రాయలసీమ జిల్లాల సదస్సును జయప్రదం చేయండి



విశాలాంధ్ర - పెద్దకడబూరు : కడపలో జరిగే రాయలసీమ జిల్లాల పంచాయతీ రాజ్ సదస్సును జయప్రదం చేయాలని పంచాయతీ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లెనిన్ బాబులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్వగృహం నందు బెలగల్ సర్పంచ్ రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన మంత్రాలయం నియోజకవర్గ స్థాయి పంచాయతీ రాజ్ ఛాంబర్ సదస్సుకు ముఖ్య అతిథులుగా పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లెనిన్ బాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, నరవ శశిరేఖ, జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ నాయకులు మహబూబ్ బాషా, నాయకులు మల్లికార్జున, మీసేవ ఆంజనేయ, బొగ్గుల నరసన్న, హజర్ వలి, ఎంపీటీసీ బేబి రాణి,మాజీ ఎంపీటీసీ మహాదేవ, మాజీ సర్పంచ్ నరసన్న, జయమ్మ, రంగన్న, ఈరన్న, రాజు, యోహాను, కొండన్న, సర్పంచులు రామాంజనేయులు, శివప్ప, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 13, డిసెంబర్ 2023

టీడీపీని గెలిపించండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని ఆళ్లగడ్డ తాలూ టిడిపి యువ నాయకులు భూమా జగద్విఖ్యాత్ రెడ్డి అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని కుద్బా వీధి, బీగాల వీధి, సత్రం వీధిలో మంగళవారం బాబుష్యూరిటి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రం అందించి తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు. భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమం ద్వారా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుంబానికి బంగారు భవిష్యత్తు చూపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ బాషా, మాజీ జెడ్పిటీసి చాంద్ బాష, తెదేపా నాయకులు అనంత రామ సుబ్బారెడ్డి, గుండా మణి, ఎయిర్టెల్ శేఖర్ రెడ్డి, కాంట్రాక్టర్ సన్నేబై గారి జిలాని, భాస్కర్ యాదవ్, చింతకుంట్ల రామశేఖర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమిస్తాం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటాలు ఆపేది లేదని సిఐటియు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు గోవిందు బి రాముడు ఏఐటీయూసీ తాలూకా నాయకులు వి తిమ్మ గురుడు ఐఎఫ్టియు నాయకులు కే ప్రసాద్ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) జిల్లా సహాయ కార్యదర్శి బి గోవర్ధనమ్మ అర్బన్ అధ్యక్ష కార్యదర్శులు నాగలక్ష్మి నాగ శిరోమణి కృష్ణవేణి డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు ఏఐటీయూసీ ఐ ఎఫ్ టి యు అనుబంధ అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించబడింది. సమ్మెలో భాగంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు అంగన్వాడీలకు కనీసం 26 వేల రూపాయలు ఇస్తానని, పెన్షన్ గ్రాడ్యుటి మెడికల్ సెలవులు వారసత్వపు హక్కు కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. అంగన్వాడీలు అనవసరంగా ఉండే మూడు యాప్లను తొలగించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల పట్ల ప్రభుత్వ న నిర్లక్ష్య వైఖరిని విడనాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వానికి అనేకసార్లు తమ సమస్యలపై విన్నవించిన స్పందించడం శోచనీయమని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూనే సమ్మెల లోకి వెళ్లామన్నారు. ఈ సమ్మెలో అంగన్వాడి నాయకురాలు పద్మ శైలజ నాగేశ్వరమ్మ బసమ్మ బండ లతా గ్రేస్ అమ్మ మేరీ నీరజ మల్లేశ్వరి పుష్ప జయమ్మ శంషాద్ బేగం సునీత రాగమ్మ ప్రభావతి సునంద వెంకటేశ్వరమ్మ తులసి ప్రమీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 512 తక్షణమే రద్దు చేయాలి

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : కర్నూల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి రెండో రోజుకు చేరుకున్నాయి ఈ దీక్షలో కూర్చున్న న్యాయవాదులు శ్రీనివాసులు, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, మనోహర్, చక్రపాణి, బాబు సాబ్, రామాంజనేయులు, బిఎస్ రవికాంత్ ప్రసాద్, తదితరులు దీక్షలో కూర్చున్నారు . ఈ దీక్షలో ఉద్దేశించి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగభూషణం నాయుడు, సీనియర్ న్యాయవాదులు ఓంకార్, ప్రభాకర్ రెడ్డి లు హాజరై వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న 512 తక్షణమే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కొద్ది రోజుల నుంచి సామరసంగా న్యాయవాదులు విధులను బహిష్కరించి జీవో నెంబర్ 512 రద్దు చేయాలని డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తున్నది వారు ఆవేదన వ్యక్తం తెలియజేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని 512 రద్దు చేయకపోతే భవిష్యత్తులో చాలా తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు అనేక రూపంలో చేపడుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సీనియర్ న్యాయవాదులు మహిళ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలను తగ్గించాలి

విశాలాంధ్ర-పత్తికొండ : పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోలంకి రామస్వామి, అసెంబ్లీ కన్వీనర్ రంజిత్ కర్ని లు డిమాండ్ చేశారు. మంగళవారం బిజెపి రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా పత్తికొండలో నాలుగు స్తంభాల మండపం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి నాలుగున్నర సంవత్సరాల పాలన కాలంలో ట్రూ అప్ చార్జీల పేరుతో 8సార్లు విద్యుత్ చార్జీలు పెంచి, ప్రజలపై 57 వేల కోట్ల రూపాయలు భారం మోపడం జరిగిందన్నారు. రాష్ట్రంలో తీవ్ర కరువు కాటకాలతో ప్రజలు అల్లాడిపోతున్నారని, కరువు నుండి తక్షణమే విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ విష్ణు ప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కోకన్వీనర్ గోవర్ధన్ నాయుడు, జిల్లా కార్యదర్శి మల్లేష్ నాయుడు, నాయకులు పూనా మల్లికార్జున, శంకరయ్య ఆచారి, దండి మల్లికార్జున, లక్ష్మణ స్వామి, నరేష్, రామలింగ, గోరంట్ల, నాగేష్, మనోహర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు రుణాలు మంజూరు చేస్తాం

విశాలాంధ్ర-పత్తికొండ: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు పత్తికొండ పరిధిలో గల కౌలు రైతులకు రుణాలు మంజూరు చేస్తున్నట్లు సహకార పరపతి సంఘం చైర్మన్ ప్రభాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. రుణ సౌకర్యానికి సంబంధించి సిసి ఆర్ సి కార్డు, మరియు ఆధార్, ఫోటో డాక్యుమెంట్స్ సంఘ సిబ్బందికి ఇవ్వాలన్నారు. కౌలు రైతులు రుణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జగన్ తోనే రాష్ట్ర భవిష్యత్తు

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : రాష్ట్రంలో అర్హులందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే రాష్ట్ర భవిష్యత్తు ఉందని మండల జడ్పిటిసి కిట్టు, ఎంపీపీ భర్త లుముంబ, వైసీపీ మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్, జె సి ఎస్ మండల కోఆర్డినేటర్ రాజారెడ్డి అన్నారు. మంగళవారం లోని మండలంలోని తెర్నేకల్ గ్రామంలో రాష్ట్రానికి సీఎం జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని గ్రామ సచివాలయంలో నిర్వహించారు. ముందుగా వైసీపీ పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు.వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాల కింద గ్రామ సచివాలయ పరిధిలో 56 కోట్ల90లక్ష లులబ్ధి పొందినట్లు తెలిపారు. రాష్ట్రానికి మరోసారి జగన్ ముఖ్యమంత్రిగా చేసుకుంటూనే అర్హులైన పేదలందరికీ అన్ని సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.ఎంపీడీవో గౌరీ దేవి,ఈవోఆర్ డి సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి రాముడు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

నియోజకవర్గ ఇన్చార్జ్ క్రాంతి నాయుడు

విశాలాంధ్ర-పత్తికొండ: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ క్రాంతి నాయుడు పేర్కొన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికలలో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో అనేక సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేపట్టగా టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఫ్యాక్టరీ, పాలిటెక్నిక్ కళాశాలలకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు.హంద్రీనీవా కాలువల ద్వారా చెరువు లకు నీళ్లు నింపాలని, విద్య,వైద్యరంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అనే నినాదంతో ఇందిరా క్రాంతి యాత్రలో భాగంగా పల్లె యాత్ర, పల్లెనిద్రకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సోమశేఖర్ గౌడ్, సలీం పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే పేదల జీవితాలకు భరోసా

విశాలాంధ్ర - బనగానపల్లె: టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు తోనే నిరు పేదల జీవితాలకు భరోసా లభిస్తుందని బీసి ఇందిరమ్మ పేర్కొ న్నారు. బనగానపల్లె పట్టణం చంద్రబాబు నగర్ లో బాబు షూరిటీ భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమం బీసీ ఇందిరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. నియోజవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు రాయలసీమ సలాం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటింటికి తిరిగి ప్రజలకు టీడీపీ పథకాలపై అవగాహన కల్పించడం జరిగింది. 2024 ఎన్నికల్లో టీడీపీ కి ఓటు వేసి బనగానపల్లె ఎమ్మెల్యే గా బీసీ జనార్దన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడంతో పాటు చంద్రబాబును సీఎం గా చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఆయా కుటుంబాలకు చేకూరే లబ్ది గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు సీనయ్య, బొబ్బల గోపాల్ రెడ్డి, ఖాసింబాబు, రాయలసీమ సలాం, కృష్ణ నాయక్, బొబ్బల రామ మద్దిలేటి రెడ్డి, తులసి రెడ్డి, బండి మౌళీశ్వర్ రెడ్డి ,అత్తర్ కలాం, శేషారెడ్డి, బాల తిమ్మారెడ్డి (చిచ్చా), పుల్లారెడ్డి, ఇస్మాయిల్ ఖాన్, నాగేశ్వర్ రెడ్డి, మురళీమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహంపై మూత్ర విసర్జన

విశాలాంధ్ర - ఆత్మకు రూరల్ : ప్రపంచ మేధావి, దళిత జాతి ముద్దుబిడ్డ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంపై, మూత్రవిసర్జన చేసిన దుండగున్నీ వెంటనే అరెస్టు చేయాలని, దళిత సంఘాలు మాల మహానాడు, మాదిగ దండోరా ఆధ్వర్యంలో మంగళవారం నాడు పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుండి గౌడ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేయడం జరిగింది. కార్యక్రమం సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు చిలుక రాబిన్ సన్ రాజు, మాల మహానాడు అధ్యక్షులు మురహరి మల్లయ్య శీలం శేషు, భాష పోగుల దరగయ్య, మొదలగు వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేయడము, చేతులు తీసివేయడం కాకుండా నేరుగా అంబేద్కర్ విగ్రహం పైకి ఎక్కి మూత్రవిసర్జన చేయడం దుర్మార్గపు చర్యని, ఈ సంఘటనను దళిత సంఘాల ఆధ్వర్యంలో పూర్తిగా ఖండిస్తున్నామని, అంబేద్కర్ విగ్రహాలకు భద్రత కల్పించాలని, దళితులు ఆత్మ గౌరవం కాపాడాలని ,భవిష్యత్తులో ఇలాంటి చర్యలు జరగకుండా ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవాలని, దుండగున్ని వెంటనే అరెస్టు చేయాలని ,లేని పక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు చిలుక రాబిన్సన్ రాజు, మాల మహానాడు తాలూకా నాయకులు మురహరి మల్లయ్య, శీలం శేషు ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు భాష పోగుల దరగయ్యా, బుజ్జన్న, ఏమ్మని శివ, బాలరాజు, గిరి, నాగయ్య ,నాని, పాములపాడు అంకన్న, సంపత్ సుధాకర్ రాఘవేంద్ర ,దేవరాజు, శ్రీను, రామకృష్ణ, పాల్గొన్నారు.

కృత్రిమ గర్భాదారణతో మేలు జాతి పశువులు

డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసన్న బాబు

విశాలాంధ్ర - కల్లూరు : పశువులలో కృత్రిమ గర్భాదరణ చేస్తే మేలు జాతి దూడలు ఉత్పత్తి చేయవచ్చని పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ దుర్గ ప్రసన్న బాబు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం కల్లూరు మండల పరిధిలోని ఏ గోకులపాడు గ్రామంలో జూనియర్ అసిస్టెంట్ ఆఫీసర్ పి .శ్రీరాములు ఆధ్వర్యంలో పశువిజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దుర్గా ప్రసన్న బాబు, పశువైద్యాధికారి డాక్టర్ వెంకట సుబ్బన్న లు పాల్గొని మాట్లాడుతూ పశువుల జీవితకాలం 15 సంవత్సరాలు మాత్రమే ఉంటుందని గత కొన్ని దశాబ్దాలుగా మేలు జాతి దూడల నుండి వీర్యకణాలను ఉత్పత్తి చేసి పశువులకు వేసే కార్యక్రమాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న పథకాలపై రైతులు అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. మన రాష్ట్రంలో పశు వీర్యకణాల ఉత్పత్తి కేంద్రాలు నంద్యాల, విశాఖపట్నం, గుంటూరు, బనవాసి తదితర ప్రాంతాల్లో కేంద్రాలు ఉన్నాయని వాటి ద్వారా మేలు జాతి వీర్యకణాలను ఉత్పత్తి చేసి పశువులకు వేయడం జరుగుతుందని ఒక్కొక్క రైతు 500 రూపాయలు చెల్లిస్తే పశువులకు రెండు దబ్బలు కృత్రిమ గర్భధారణ చేస్తామని తెలిపారు. ఆడజాతి దూడలు పుట్టేందుకు ముందే నిర్ధారించిన కృత్రిమ గర్భధారణ చేయడం జరుగుతుందని అలా కాని పక్షంలో రైతులు చెల్లించిన మొత్తంలో సగం పూర్తిగా ప్రభుత్వమే చెల్లిస్తుందిని రైతులకు తెలిపారు కావున రైతులు పశువులకు కృత్రిమ గర్భాధారణ చేసి మేలు జాతి పశువుల ఉత్పత్తికి పాటుపడాలని పిలుపునిచ్చారు. పుట్టిన బిడ్డ దగ్గర నుండి కాటికి కాళ్లు చాపే వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి పాల అవసరం ఎంతో ఉందని ప్రజా అవసరాలను తీర్చాలంటే మేలు జాతి పశువుల ఉత్పత్తి ఎంతో అవసరమని ఆయన తెలిపారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

అంకిత భావంతో క్రీడలు నిర్వహించాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 15 నుండి సచివాలయ స్థాయిలో నిర్వహించబోయే "ఆడుదాం ఆంధ్రా - 2023" క్రీడలు అంకితభావంతో నిర్వహించాలని పట్టణ పురపాలక సంఘం కమిషనర్ కిషోర్ అన్నారు. మంగళవారం ఆన్ లైన్ స్కోరింగ్ ఏ విధంగా నమోదు చేయాలి అనే అంశం పై నందికొట్కూరు నియోజక వర్గ పరిధిలోని 06 మండలాల సచివాలయాల నుండి ఇద్దరు వాలంటీర్ లకు నందికొట్కూరు పట్టణంలోని స్థానిక సాపూరు ఫంక్షన్ హాల్ నందు నంద్యాల జిల్లా స్పోర్ట్స్ అథారిటీ తరపున హాకీ కోచ్ సుదర్శన్ మాస్టర్ ట్రైని గా హాజరై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మున్సిపల్ కమిషనర్ కిషోర్, ఎంపీడీవో శోభ రాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్ విజయవంతానికి కృషి చేస్తున్నదని ప్రతిష్టాత్మకమైన ఈ క్రీడలను అధికారులు, వాలంటీర్లు, వ్యాయమ ఉపాధ్యాయులు పరస్పర సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు. కాంపిటీటివ్ గేమ్స్ అయిన క్రికెట్, వాలీ బాల్,కబడ్డీ, ఖో- ఖో, షటిల్ బ్యాడ్మింటన్ లు సచివాలయ స్థాయిలో వార్డు వాలంటీర్లే నిర్వహించాలని ఈ క్రీడల నిర్వహణలో వాలంటీర్లు కీలకంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మరియు కర్నూలు జిల్లాల శాప్ కో-ఆర్డినేటర్ లు స్వామిదాసు రవి కుమార్, శ్రీనాథ్ పెరుమాళ్ళ, నియోజక వర్గ ఇంఛార్జి దోరతి,నందికొట్కూరు మండల ఇంఛార్జి వీరన్న, మిద్దురు మండల ఇంఛార్జి వెంకటేశ్వర్లు, పగిడ్యాల మండల ఇంఛార్జి కృష్ణ, జూపాడు బంగ్లా మండల ఇంఛార్జి స్వరూప, పాములపాడు మండల ఇంఛార్జి రాజశేఖర్, కొత్త పల్లె మండల ఇంఛార్జి మురళీ నాయక్ మరియు నియోజక వర్గ పరిధిలోని ఫిజికల్ డైరెక్టర్ లు పాల్గొన్నారు.

బాధితులకు ఎమ్మెల్యే పరిహారం పంపిణీ

విశాలాంధ్ర - వెలుగోడు : బాధితులను ఎల్లప్పుడూ ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. వెలుగోడు మండల పరిషత్ కార్యాలయం నందు మంగళవారం పలువురు బాధితులకు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. అబ్దుల్లాపురం గ్రామానికి చెందిన కురువ శ్రీనివాసులు(రైతు) గత మూడు సంవత్సరాల కింద తన పొలము బోరు బావి దగ్గర నీళ్లు కట్టుకునే సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి అక్కడి కి అక్కడే మృతి చెందాడు. ఈ మేరకు భార్య లక్ష్మీదేవికి 5 లక్షల రూపాయలు చెక్కును అందజేశారు . అలాగే వేల్పనూరు గ్రామానికి చెందిన మత్స్యకారులు శీలం అంకన్న, భార్యా శీలం జయలక్ష్మిలు,గత ఏడాది వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో చేపల వేటకు వెళ్ళి ప్రమాదవశాత్తు పుట్టి మునిగి మరణించడం జరిగింది, ఈ మేరకు వెలుగోడు మండల ఎంపీపీ లాలం రమేష్ గతంలో దాతల సహకారంతో ఎమ్మెల్యే చేతుల మీదగా లక్ష 16 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈరోజు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రెండు లక్షల చెక్కును వారి కుటుం బానికి ఎమ్మెల్యే చెక్కును అందజేశారు. అలాగే రేగడగూడూరు గ్రామం లోని సి ఎస్ ఐ చర్చి నిర్మాణం కోసం ఎమ్మెల్యే తన సొంత నిధులు 50 వేల రూపాయలను కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు ఎంపిపి లాలం రమేష్ ,జెడ్పి కో ఆప్షన్ మెంబర్ సులేమాన్ , అంబాల ప్రభాకర రెడ్డి , వైస్ ఎంపిపి శంకర్ నాయక్ , సింగిల్ విండో చైర్మన్ నాగేశ్వర రెడ్డి , సుధాకర్ రెడ్డి , షంషీర్ అలీ , రామ్మోహన్ రెడ్డి , తెలుగు రమణ , నాయకులు కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా పోటీలకు కిట్ల పంపిణీ

విశాలాంధ్ర- నంద్యాల రూరల్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన"ఆడుదాం ఆంధ్రా"క్రీడా పోటీలు ఈనెల15 తేదీ నుండి వచ్చే ఏడాది ఫిబ్రవరి 3 తేదీ వరకు క్రీడా పోటీలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు జరుగుతాయనీ ఎంపీడీవో సుగుణశ్రీ తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు నంద్యాల మండలం ఎంపీపీ శెట్టి ప్రభాకర్, ఎంఈఓ బ్రహ్మ నాయక్,ఎంపీడీవో సుగుణశ్రీ ఈవో ఆర్డి మహేందర్రెడ్డి చేతుల మీదుగా ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులకు "ఆడుదాం బిఆంధ్రా టోర్నమెంటులకు సంబంధించిన పరికరాలను అందజేశారు. కిట్ల పంపిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అక్బర్ వలి,అంకన్న, కీర్తన, మరియు ఏవో శ్యాము, ఏపీవో శ్రీ కళారెడ్డి ఆయా గ్రామానికి చెందిన కార్యదర్శులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించేందుకే సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. ఎంపీడీవో కే వి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశానికి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాయక్ ధిల్షాద్ ముజఫర్ హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎంపిపి జెడ్పీటీసీ,తో పాటు మండల స్థాయి అధికారులు తమ తమ నివేదికలను చదివి వినిపించారు. మండల గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

విద్యా సాధికారత జగనన్నతోనే సాధ్యం

నంద్యాలలో విద్యార్థినీ, విద్యార్థులతో భారీ ర్యాలీ

విశాలాంధ్ర - నంద్యాల : విద్యాసాధికారత,జగనన్నతోనే సాధ్యమంటూ నంద్యాలలో విద్యార్థినీ, విద్యార్థులు భారీ ర్యాలీ చేపట్టారు. వైసీపీ విద్యార్థి విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షులు సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో పద్మావతినగర్ జ్యోతిబా పూలే విగ్రహం నుంచి శ్రీనివాససెంటర్ లోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ విగ్రహం వరకు పది వేల మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య, రాయలసీమ విద్యార్థి, యువజన సంఘాల జేపీసీ చైర్మన్లు బి.శ్రీరాములు, రామినేని రాజునాయుడు, జేపీసీ అధ్యక్షులు బందెల ఓబులేసు, కన్వీనర్లు షేక్ రియాజ్, జయరాజు, రవీంద్ర నాయక్, వైసీపీ విద్యార్థి విభాగం నేతలు రెడ్డిపోగు ప్రశాంత్, దిలీప్, గౌతమ్ లు మాట్లాడుతూ విద్య రంగంలో సమూలమైన మార్పులు తీసుకొస్తూ విద్యార్థుల సంక్షేమం కొరకు విద్యా కానుక, విద్యా దీవెన, వసతి దీవెన లాంటి ఏంతో ప్రతిష్టాత్మక కార్యక్రమాలు అమలు చేస్తూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని జగనన్న గోరు ముద్ద ప్రవేశ పెట్టిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు.

గ్రామ, వార్డు ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : గ్రామ, వార్డు సచివాలయాలలో పనిచేస్తున్న ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఎనర్జీ అసిస్టెంట్ల సంఘం నాయకులు సాంబయ్య, దస్తగిరిలు డిమాండ్ చేశారు. గ్రామ, వార్డు సచివాలయ ఎనర్జీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం వారం చాగలమర్రి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం,విద్యుత్ కేంద్రం దగ్గర గ్రామ సచివాల ఎనర్జీ అసిస్టెంట్లు నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల కింద ఎనర్జి అసిస్టెంట్లుగా మేము పనిచేస్తున్నామని, అయితే మిగతా శాఖల సచివాలయ సిబ్బంది మాదిరిగా కాకుండా మేము 24 గంటలు పని చేస్తున్నామని తెలిపారు. పని ఒత్తిడి వల్ల ఎనర్జీ అసిస్టెంట్లు చాలామంది ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయారని వివరించారు. ప్రభుత్వం నుండి ఎటువంటి బెనిఫిట్స్ రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామ, వార్డు సచివాల ఎనర్జీ అసిస్టెంట్లు సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎంపీడీవో మహబూబ్దౌలా,విద్యుత్ ఏఈ షాజహాన్కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ లు గౌడ్,హుసేన్ బాష,వెంకటేష్,కృష్ణానాయక్, సురేష్,సతీష్కు మార్, వెంకటేష్ నాయక్, తిరుమలయ్య లు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ ప్రారంభం

విశాలాంధ్ర- బనగానపల్లి: మండల పరిధిలోని పలుకురు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం నీటి వసతి కొరకు వాటర్ ట్యాంక్, పైపులు నిర్మాణం కొరకు సహకరించిన కావేటి వెంకటరాముడు మరియు 10వ తరగతి పూర్వ విద్యార్థి బ్యాంకు క్యాషియర్ మధులను ప్రత్యేకంగా అభినందించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే కాలంలో పూర్వ విద్యార్థులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, టీచర్స్, విద్యార్థులు, ఉప సర్పంచ్ శివకృష్ణ, జగదీశ్వర్ రెడ్డి, పుల్లారెడ్డి , రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రైలు పట్టాలపై మహిళా మృతదేహం

విశాలాంధ్ర - బనగానపల్లె : బనగానపల్లె,నందవరం గ్రామాల మధ్యలో రైల్వే పట్టాల పై చనిపోయిన గుర్తు తెలియని ఆడ శవం లభ్యం రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

ఓటు వినియోగంపై అవగాహన

విశాలాంధ్ర - డోన్ రూరల్ : ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని డిప్యూటీ తాసిల్దార్ మధు వీఆర్వో సునీల్ అన్నారు. తాసిల్దార్ విద్యాసాగర్ అదేశాల మేరకు మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఓటు హక్కును ఏ విధంగా వేయాలి అన్న విషయం మరియు ఈవీఎం వినియోగం, ఓటు హక్కు వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలు తెలుపుతూ అవగాహన కల్పించారు. అలాగే ఓటును చేర్చడం, ఒక చోట నుండి మరొక చోటికి మార్చుకోవడం, ఒకే ఇంటిలో ఎక్కువ మంది ఓటు నమోదుల వంటి వాటిని గుర్తించి తొలగించడం, చనిపోయిన వారి ఓట్ల ను తొలగించడం జరుగుతుందని ఓటు హక్కు కలిగిన వారికి ఏవైనా అనుమానాలు ఉంటే వారికి సంబంధించిన బిఎల్ఓలను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, మనోహర్ , రెవెన్యూ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అమావాస్య పూజలు

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైల మహా క్షేత్రంలో అమావాస్యను కార్తీకమాసం చివరి రోజున పురస్కరించుకొని ఆలయంలో పలకల నందీశ్వరునికి,బయలువీరభద్రస్వామికి సుబ్రహ్మణ్య స్వామికి వేరువేరు సమయాలలో దేవస్థానం వారు లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ సర్కారీ సేవగా స్వామివార్లకు ప్రత్యేక అభిషేకములు అర్చనలు షోడశోపచార పూజలు నిర్వహించారు ప్రతి మంగళవారం అమావాస్య రోజు వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు ప్రతి మంగళవారం త్రయోదశి రోజున నందీశ్వరునికి ప్రదోషకాలంలో పూజలు ప్రతి మంగళవారం షష్టి కృత్తికా నక్షత్రం రోజున సుబ్రహ్మణ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు సర్కారీ సేవగా దేవస్థానం వారు నిర్వహించడం జరుగుతుంది ఆయా దేవతామూర్తులకు ఇష్టమైన తిథి వార నక్షత్రపు రోజుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించటం వల్ల క్షేత్రానికి వచ్చే భక్తులు కోరిన కోరికలు త్వరగా అభివృద్ధి కూడా జరుగుతుందని దృఢ సంకల్పంతో లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ భక్తుల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందించేందుకు సర్కారీ సేవగా ఈ ప్రత్యేక పూజలను దేవస్థానం వారు నిర్వహిస్తున్నారు ఈ సేవలో భక్తులు పరోక్షంగా కూడా పాల్గొనేందుకు దేవస్థానం వారు అవకాశం కల్పిస్తున్నారు.

దళిత శంఖారావం సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - బేతంచెర్ల : 14 న నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగే దళిత శంఖారావం సభను జయప్రదం చేయాలని జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్మలపాటి రాజారావు,జిల్లా కార్యదర్శి మెట్ల భాస్కర్,రాష్ట్ర క్రిస్టియన్ కార్యదర్శి మేకల నాగరాజులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లో నిత్యం దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలు, హత్యాచారాలు ధమనకాండలకు,దళిత వ్యతిరేఖ నిర్ణయాలకు నిరసనగా తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో శంఖారావం నిర్వహిస్తున్నమని కావున ఆయా విభాగాలలోని ప్రతినిధులు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రూబిన్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, కౌన్సిలర్ రాంగోపాల్, మండల ఐ టి డి పి అధ్యక్షుడు మాధవ్, పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శ్రీపతి నాగరాజు, కానాల అంజి, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఆర్థికంగా చేయూత

విశాలాంధ్ర-పాణ్యం : మండల కేంద్రంలో గల హై స్కూల్ నందు శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీ వారు గత మూడు సంవత్సరాలగా ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల లలో 8తరగతి నుండి 10వ తరగతి వరకు (2023-2024) విద్యాభ్యాసం చదువుతున్న పేద విద్యార్థిని, విద్యార్థులకు, శ్రీరామ్ ఫైనాన్స్ వారి అధ్వర్యంలో నంద్యాల బ్రాంచ్ మేనేజర్ అయూబ్ బాషా, ఫీల్డ్ ఆఫీసర్,ఓబులేసు స్కాలర్షిప్ లు అందజేశారు. ప్రతి విద్యార్థికి మూడు వేల రూపాయలు విద్యార్థుల బ్యాంకు ఖాతాలో జమ చేయటం జరుగుతుంది.ఈ సంవత్సరం 92 మంది విద్యార్థులు ఈ స్కాలర్ షిప్ అర్హులయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పండెంట్ వాసుదేవ రెడ్డి, అపర్ణ రెడ్డి,తమ్మరాజు పల్లెకు చెందిన యువ పారిశ్రామిక వేత్త బత్తుల శేషారెడ్డి పాల్గొన్నారు. 2024-2025 సంవత్సరం మండలం లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోగలరు.

మద్దూరులో పంటకోట ప్రయోగం

విశాలాంధ్ర - పాములపాడు : మండలం మద్దూరు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఎం.పీ.పనీశ్వర రెడ్డి వరి పంటలో పంట కోత ప్రయోగం మంగళవారం నిర్వహించారు, ముందుగా ఆయన రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులు తనిఖీ చేసి వివరాలు తెలుసుకున్నారు అనంతరం గతంలో వరి వరి పొలాన్ని పూర్తిగా వ్యవసాయ అధికారుల సూచనతో పండించిన పంటను కోత ప్రయోగాన్ని నిర్వహించారు పంట కోత ప్రయోగం చేసిన తరువాత ఎకరాకు సగటున 42 బస్తాలు వచ్చినట్లు ఆయన తెలిపారు వ్యవసాయ అధికారుల సూచన మేరకు ఆధునిక పద్ధతులతో వరి పంటను అధిక దిగుబడి పొందవచ్చునని ఆయన రైతులకు తెలిపారు కార్యక్రమంలో ఎంపీ ఈవో ముర్తుజావలి, రైతులు, ఇన్సూరెన్స్ అధికారులు పాల్గొనడం జరిగింది.

డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్ర నందు పనిచేస్తున్నటువంటి డాక్టర్లు సమయపాలన పాటించి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే ఆర్థర్ సూచించారు.మంగళవారం నిర్వహించిన హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తోగుర్ ఆర్థర్ హాజరయ్యారు. ఎమ్మెల్యే నూతనంగా నిర్మించిన ప్రభుత్వ సర్వజన వైద్యశా లలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను స్వయాన పరిశీలించి డాక్టర్లతో చర్చించి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు వైద్యులు పాల్గొన్నారు.